

## జర్నలిస్టుల గొంతుకగా

# 75 ఏళ్లుగా పోరు

కొమురం భీం స్ఫూర్తితో జర్నలిస్టుల ఉద్యమం

ఆదివాసీ బిడ్డల ఆత్మగౌరవ చిహ్నం ఆసిఫాబాద్

టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ

2




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం | 08 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08


# పార్కింగ్.. సెఫ్టీ లేదు

# యదేచ్ఛగా పర్మిషన్స్!




**మాల్స్ ముందు ట్రాఫిక్ చిక్కులు !!.. నిర్మల్ లో షాపింగ్ మాల్స్ తీరు !!**

**చిందర వందరగా వాహనాలు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**అన్నీ ఉల్లంఘనలేనా?.. పార్కింగ్ లేకుండా పర్మిషన్లు ఎలా?**

**ఫైర్ సేఫ్టీ ఉందా? ఆక్యుపెన్సీ ఉందా? ఎమర్జెన్సీ దారేది?**

**అధికారుల తీరుపై అనుమానాలు**

**బడా నేతల అండతో సాత్ ఖూన్ మాఫీ నేనా?**

**నిర్మల్, అక్షిత న్యూస్ :** పేరెన్నిక గల మాల్స్ జోరు.. ఇంతింతై వటుడింతై అన్న చందంగా సాగుతోంది. కోట్లు కూడబెట్టే మాల్స్.. కనీస నిబంధనలు పాటించట్లే. కాసులకు కక్కుర్తి పడి అనుమతు లిచ్చేశారు.నిర్మల్ పట్టణంలో ఇటీవల వెలసిన పెద్ద షాపింగ్ మాల్స్ తీరుపై ప్రజలు ..మిగతా 2లో

# రూ.40 కోట్లతో మందమర్రి ప్రగతి

**రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి**

**వెంకటాపూర్‌లో రూ.3 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్**

**మందమర్రిలో రూ.40 కోట్ల అభివృద్ధి పనులు**

**విద్య, వైద్యం, రహదారులు తాగునీటికి ప్రాధాన్యం**

**యువతకు జర్మన్ శిక్షణ జర్మనీలో ఉద్యోగ అవకాశాలు**

**కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



మందమర్రి,అక్షిత ప్రతినిధి: ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎస్ఈ బానోత్ రాజన్న, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో రాజేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ..మిగతా 2లో

# పోషణతోనే ఆరోగ్య సమాజం

**చిన్నారులు,గర్భిణులు బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం**

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, అక్షిత బ్యూరో :** పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బ్లాంకెట్ హాల్‌లో తొమ్మిదో పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ..మిగతా 2లో

# తండాల ప్రగతి లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తాండాల సమగ్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లంబాయి తాండా నుంచి కొత్త తాండా వరకు ఎస్టీఎస్‌డీఎఫ్ నిధులతో రూ.1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు బుధవారం ఆయన భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తాండాలకు మెరుగైన రవాణా ..మిగతా 2లో

## పోషణతోనే ఆరోగ్య సమాజం

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కుటుంబంలో పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మీధి,వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు,సిడిపిఓ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్లు జహీర్, తాహెర్, అంజలి, వీరమ్మ,నాగమ్మ, కళావతి,జ్యోతి,రూప్నీ తదితరులు పాల్గొన్నారు.

## తండాల ప్రగతి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వర్షాకాలంలో ప్రజలు, రైతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. గ్రామాలు, తాండాల మధ్య మెరుగైన రహదారి సౌకర్యం ఉంటేనే అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పి. వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య, స్థానిక సర్పంచులు సతీష్, బొట్టు శ్రీను, లింగం నాయక్, ఉప సర్పంచ్ నీలిబాయి రాజు, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, వాల్డాస్ ప్రతాప్ గౌడ్, జె వెంకటయ్య, యాదిరెడ్డి, చందర్ నాయక్, ఖలీం, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.40 కోట్లతో మందమర్రి ప్రగతి

మొదటి పేజీ తరువాయి...

శంకుస్థాపన చేశారు. గ్రామంలో 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ఎంతో కీలకమైన అభివృద్ధి కార్యక్రమమని మంత్రి తెలిపారు. భవిష్యత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తోందన్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమి కేటాయింపు విషయంలో కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, గ్రామ ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందరి సహకారంతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. సుమారు రూ.3 కోట్ల వ్యయంతో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

**వెంకటాపూర్‌లో 32 ఇందిరమ్మ ఇళ్లు**

అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించడంతో పాటు ఉచిత విద్యుత్ పథకాల ద్వారా ఆర్థిక భారం తగ్గిస్తున్నామని మంత్రి తెలిపారు. వెంకటాపూర్ గ్రామంలో ఇప్పటికే 32 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని, మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**38 మందికి పెన్షన్లు**

పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా గ్రామానికి 38 పెన్షన్లు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. అర్హులైన 38 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందనున్నాయని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

**రూ.100 కోట్లతో ప్రత్యేక పాఠశాల**

విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో సీబీఎస్‌ఈ, రెసిడెన్షియల్ విద్యా సదుపాయాలతో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు కానుందని తెలిపారు.

# పార్కింగ్.. సేఫ్టీ లేదు యదేచ్ఛగా పర్మిషన్స్!

మొదటి పేజీ తరువాయి...

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు పాటించకుండా, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అధికారుల అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకోవాలంటే మున్సిపాలిటీ చుట్టూ తిప్పుకుంటారు. ప్లాన్, సెట్ బ్యాక్, పార్కింగ్ అంటూ వంద ప్రశ్నలు వేస్తారు. మరి కోట్ల రూపాయల షాపింగ్ మాల్స్ కు మాత్రం ఈ నిబంధనలు వర్తించవా? అనేది ప్రజల ప్రశ్న. ఓపెనింగ్ లకు ఉన్న శ్రద్ధ, ప్రజల సేఫ్టీ విషయంలో ఎందుకు లేదని నిలదీస్తున్నారు.

**పార్కింగ్ లేకుండా పర్మిషన్లు ఎలా?**

నగరంలోని ప్రముఖ మాల్స్ కు కనీసం సెల్లార్ లో పార్కింగ్ సౌకర్యం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కొనుగోళ్లకు వచ్చే వందలాది వాహనాలను రోడ్లపైనే నిలపడం వల్ల ప్రధాన రహదారిపై నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. రద్దీ సమయాల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా మారుతోంది. మరి అనుమతులు ఇచ్చే సమయంలో మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఆమోదిత ప్లాన్ లో పార్కింగ్ ను పరిశీలించారా? ఆమోదిత ప్లాన్ లో ఎంత ఉంది, క్షేత్రస్థాయిలో ఎంత ఉంది? మాల్స్ లో తప్పనిసరిగా ఉండాల్సిన ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (ఓసీ), ఫైర్ ఎన్ ఓ సి లేకుండానే వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వెలుగులోకి వచ్చిన ప్రధాన ఉల్లంఘనలు ఇలా ఉన్నాయి.



**సెట్ బ్యాక్ ఏది?**

భవనం చుట్టూ ఫైర్ ఇంజన్ తిరగడానికి 6 మీటర్ల స్థలం ఉందా? ఆటోమేటిక్ స్ప్రింక్లర్లు, ఫైర్ ఎస్కేప్ మెట్లు, స్మోక్ డ్యాంపర్లు ఉన్నాయా ?ఎమర్జెన్సీ దారేది? విపత్తు సమయంలో వందల మంది బయటకు వెళ్లడానికి రెండు వేర్వేరు దారులు ఉన్నాయా? లిఫ్టులకు లైసెన్స్ ఉందా? లిఫ్టుల నాణ్యత పరీక్షలు జరిగాయా?ఎన్బిసి 2016 చట్టం ఏం చెబుతోంది? ఎన్బిసి 2016 ప్రకారం షాపింగ్ మాల్స్ (గ్రూప్-ఎఫ్ (మెర్కంటైల్ బిల్డింగ్) కిందకు వస్తాయి.భవనం చుట్టూ 4 వైపులా కనీసం 6 మీటర్ల ఖాళీ స్థలం తప్పనిసరి. ఈ ప్రమాదాలు ఏర్పడినప్పుడు ఫైర్ ఇంజన్ తిరగడానికి వీలుగా ఉండాలి. ఈ స్థలంలో పార్కింగ్ చేయకూడదు. సెల్లార్ / స్టిల్ట్ లో పార్కింగ్ తప్పనిసరి, బేస్మెంట్ లో ఉంటే రెండు ర్యాంపులు తప్పనిసరి ఉండాలి. ఫైర్ ఎన్ఓసి తప్పనిసరి, 200 చ.మీ దాటితే స్ప్రింక్లర్లు, రెండు ఫైర్ ఎస్కేప్ మెట్లు ఉండాలి. విపత్తు సమయంలో లిఫ్టులు వాడకూడదు. అందుకే ప్రతి ఫ్లోర్ నుండి రెండు సురక్షితమైన మెట్ల మార్గాలు విడిగా ఉండాలి. ఓసి వచ్చిన తర్వాతే వ్యాపారం ప్రారంభించాలి.భవనం చుట్టూ 6 మీటర్ల స్థలం లేదు, సెల్లార్ లేదు, స్ప్రింక్లర్లు లేవు, ఓసి లేదు అంటే అది 100% నిబంధనల ఉల్లంఘనే.మాల్ యాజమాన్యానిదే బాధ్యతా.. అనుమతులు ఇచ్చిన అధికారులది కాదా?

మాల్ నిర్వహణకు పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదే అయినా, వారికి అనుమతులు మంజూరు చేసే సమయంలో పార్కింగ్ ను మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించారా అనేది ప్రధాన ప్రశ్న ఉదయిస్తుంది. రద్దీ ప్రాంతాల్లో వాహనాలను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారా? నిబంధనలు ఉల్లంఘించి రోడ్డుపై వాహనాలు నిలిపే వారిపై చర్యలు తీసుకుంటున్నారా? మాల్ యాజమాన్యంతో సమన్వయం చేసి ప్రత్యామ్నాయ పార్కింగ్ ఏర్పాట్లపై దృష్టి సారించారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో వాహనాలు రోడ్డుపై వరుసగా నిలపడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా మారుతోందని, ఇది భవిష్యత్తులో మరింత తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి మాల్‌కు మంజూరైన అనుమతులు, ఆమోదిత భవన ప్రణాళిక, అందులో చూపిన పార్కింగ్ స్థలం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పార్కింగ్ వివరాలను బహిరంగపరచాలని, నిబంధనలకు విరుద్ధంగా పరిస్థితి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి మున్సిపల్, ఫైర్, టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్ శాఖలతో సంయుక్త విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టుల గొంతుకగా 75 ఏళ్లుగా పోరు

**కొమురం భీం స్ఫూర్తితో జర్నలిస్టుల ఉద్యమం**

**ఆదివాసీ బిడ్డల ఆత్మగౌరవ చిహ్నం ఆసిఫాబాద్**

**టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో :** జోడేఘాట్ సాక్షిగా, జల్... జంగల్...జమీన్ తమ హక్కుగా గర్జించి, అణచివేతకు ఎదురు నిలిచి, అన్యాయానికి తలవంచకుండా, ఆదివాసీ బిడ్డల ఆత్మగౌరవం కోసం ఎదురొడ్డి పోరాడిన వీరుడు కొమురం భీం పోరాట స్ఫూర్తితో జర్నలిస్టులు హక్కుల సాధనకై ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ పిలుపు నిచ్చారు. బుధవారం నాడు టీయూడబ్ల్యూజే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ, ఆసిఫాబాద్ పట్టణంలోని రోజ్ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో, కొమురం భీం ప్రాంగణంలో జరిగింది. ఈ సభకు ఆయన విశిష్ట అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఆసిఫాబాద్ అంటే అడవి మాత్రమే కాదని, ఆదివాసీ బిడ్డల ఆత్మగౌరవానికి అది చిరునామా అని విరాహత్ అభివర్ణించారు. ఆసిఫాబాద్ ఒక జిల్లా మాత్రమే కాదని, కొమురం భీం పోరాట వారసత్వాన్ని మోస్తున్న నేల అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోరాటాలు, త్యాగాలు, విజయాలతో కూడిన సుదీర్ఘ చరిత్ర కలిగి ఉన్న ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల గొంతుకగా, 75ఏళ్ల నుండి మడమ తిప్పని పోరాటాలు చేస్తున్న గొప్ప చరిత్ర తమ సంఘానికి ఉందని, తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలు తమ సంఘం సాధించినవేనని ఆయన స్పష్టం చేసారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకో, ప్రభుత్వానికో అనుబంధంగా పనిచేయలేదని,

జర్నలిస్టుల, మీడియా పక్షపాతిగా నిలబడి రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్నట్లు విరాహత్ అలీ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించడం సరైంది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ స్కీమ్ అమలుకాక పోవడంతో అప్పులు చేసి చికిత్స పొందుతున్నారని, మరి కొందరు అప్పులు చేసే స్తోమత లేక అనారోగ్యాలతో తనువు చాలిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. అలాగే ఇండ్లు, ఇంటి స్థలాల హామీని ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడంతో జర్నలిస్టుల్లో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టుల ప్రధాన సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని విరాహత్ అలీ కోరారు. గౌరవ అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ, ట్రేడ్ యూనియన్ నియమావళికి అనుగుణంగా సంస్థాగత నిర్మాణంతో రాష్ట్రంలో కొనసాగుతున్న ఏకైక జర్నలిస్టుల సంఘం తమదేనని ఆయన పేర్కొన్నారు. 33జిల్లాల్లో వేలాది జర్నలిస్టుల సభ్యత్వాలతో తమ సంఘం శాఖలు బలోపేతంగా పనిచేస్తున్నట్లు రాంనారాయణ స్పష్టం చేసారు. జర్నలిస్టుల సంక్షేమం తప్పా, వేరే వ్యామోహాలు తమకు లేవని ఆయన అన్నారు. ఇంకా ఈ సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్ రెడ్డి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ రహ్మాన్, సంపత్, యూనియన్ జిల్లా నాయకులు కృష్ణం రాజు, ప్రకాష్ గౌడ్, జమీల్, గిరిజా బాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 250మంది జర్నలిస్టులు మహాసభకు హాజరవ్వడం విశేషం.

**కథనాల్లో వాస్తవాలు ఉండాలి: జిల్లా కలెక్టర్ హరిత**

ప్రజా సమస్యలపై జర్నలిస్టులు రాసే కథనాల్లో వాస్తవాలు ఉంటేనే అవి విశ్వాసం పొందగలుగుతాయని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. టీయూడబ్ల్యూజే మహాసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజా క్షేత్రంలో అధికార యంత్రాంగంతో కలిసి జర్నలిస్టులు టీమ్ వర్క్ చేస్తే సత్ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## వేరుశనగ రైతులకు డీకార్టికేటర్ యంత్రం

# ఎంతో ఉపయోగకరం

**యంత్రం పనితీరు, సామర్థ్యం, రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: వేరుశనగ పంట సాగు చేసే రైతులకు పంట అనంతర ప్రక్రియలో ఇబ్బందులను తగ్గించి, శ్రమను ఆదా చేసేందుకు అందుబాటులోకి తీసుకొచ్చిన డీకార్టికేటర్ యంత్రం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.

అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేరుశనగ గింజల నుంచి పొట్టు తొలగించే డీకార్టికేటర్ యంత్రం ద్వారా నిర్వహిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం పరిశీలించారు. అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని



చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ యంత్రం పనితీరును స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా యంత్రం ఏర్పాటు చేసిన ఉద్దేశ్యం, దాని పనితీరు, సామర్థ్యం, ఒకేసారి ఎంత పరిమాణంలో వేరుశనగను శుభ్రపరచి గింజలను వేరు చేయగలదు, రైతులకు ఏ విధంగా సేవలు అందిస్తున్నారనే అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వేరుశనగ కాయల నుంచి పొట్టును తొలగించి, నాణ్యమైన గింజలను వేరు చేసే ప్రక్రియను అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

వేరుశనగ సాగులో పంట కోత అనంతరం గింజలను వేరు చేయడం, శుభ్రపరచడం వంటి పనులకు రైతులు గతంలో ఎక్కువ సమయం, శ్రమ వెచ్చించాల్సి వచ్చేదని, యాంత్రీకరణ ద్వారా ఈ ప్రక్రియను సులభతరం చేయవచ్చని, ముఖ్యంగా చిన్న, సన్నకార రైతులకు ఇటువంటి యంత్రాలు అందుబాటులో ఉండటం వల్ల పంట అనంతర పనుల్లో శ్రమ, సమయం ఆదా అవుతుందని తెలిపారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ యంత్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవసరమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేరుశనగ సాగు చేసే రైతులకు యంత్రం ద్వారా అందించే సేవలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వ్యవసాయ పనుల్లో ఆధునిక పద్ధతులను ప్రోత్సహించవచ్చని కలెక్టర్ తెలిపారు. పంటల సాగు నుంచి పంట అనంతర ప్రక్రియ వరకు రైతులకు అవసరమైన సాంకేతిక, యాంత్రీకరణ సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేయి స్తంభాల దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు..

**ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : వేయి స్తంభాల దేవాలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ రుద్రేశ్వర దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ ఈఓ, ఉత్సవ నిర్వాహకులతో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ నాయకులు కోన శ్రీకర్,పల్లం రమేష్,తాటిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే ఆస్పత్రి.. వైద్యం దొరక్క ప్రజల అవస్థలు!

**20 రోజులుగా వైద్య పరీక్షలు నిలిచిపోయాయి..**

**మందులు, ఇంజక్షన్లు కరువు**

**డీఎంహెచ్ఓ, సంబంధిత అధికారులకు టీడీపీ నాయకులు వినతిపత్రం అందజేత**

**సమస్యలు పరిష్కరించకపోతే ప్రజల తరఫున పోరాటం: టీడీపీ**



రామన్నపేట అక్షిత ప్రతినిధి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు సక్రమంగా అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను టీడీపీ మండల ఇన్‌చార్జి మీర్జా పజిల్ బేగ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి నకిరేకంటి గణేష్, నాయకులు బత్తుల సత్యం, వడ్లకొండ సత్తయ్య పరిశీలించారు. ఆస్పత్రిలో దాదాపు 20 రోజులుగా వైద్య పరీక్షలు నిర్వహించడం లేదని టీడీపీ నాయకులు తెలిపారు. రోగులకు అవసరమైన మందులు, ఇంజక్షన్లు, గాయాలకు ఉపయోగించే ఆయింట్‌మెంట్లు సైతం అందుబాటులో లేవని పేర్కొన్నారు. దీంతో వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వస్తున్న పేద, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, రోగులకు అవసరమైన మందులు, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచడంతో పాటు వైద్య పరీక్షల సదుపాయాలను పునరుద్ధరించాలని కోరుతూ డీఎంహెచ్ఓ, సంబంధిత అధికారులకు టీడీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే పేద ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. తక్షణమే సమస్యలను పరిష్కరించకపోతే ప్రజల తరఫున ఆందోళన చేపట్టి, పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

## పోషకాహార ఆవశ్యకతను తెలుసుకోవాలి

**తల్లి, బిడ్డల ఆరోగ్య రక్షణకు అంగన్వాడీలు**



భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి: గర్భవతులు ,బాలింతలు పోషకార ఆవశ్యకతను తప్పనిసరిగా తెలుసుకోవాలని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఒకటవ అంగన్వాడీ సెంటర్లో పోషకాహార వారోత్సవాలు బుధవారం జరిగాయి. సందర్భంగా సర్పంచ్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ తల్లి ,బిడ్డల రక్షణ కోసం అంగన్వాడీలు పనిచేస్తున్నాయన్నారు. అంగన్వాడీలు చిన్నారులకు స్వేచ్ఛ తో కూడిన ఆట,పాటలతో విద్యను అందిస్తున్నాయన్నారు. సిడిపిఒ స్వరూప రాణి మాట్లాడుతూ అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు ఉప్పు నీటితో శుభ్రంగా కడిగి వండు కోవాలన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే ప్రతి ఆహారం విలువైనదేనని తెలిపారు. అనంతరం రకరకాల పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. గర్భవతులకు శ్రీమంతాలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పారిజాతం, ఏఎన్ఎంలు కళ, వనజ, స్వరూప, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో కలిసి ఈవీఎం గోదాంను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం సీల్‌ను పరిశీలించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. గోదాం వద్ద భద్రతా సిబ్బంది నిరంతరం పటిష్ట నిఘా కొనసాగించాలని సూచించారు. గోదాం నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్‌తో పాటు గుర్తింపు పొందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్, బీఎస్పీ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి హబీబ్, విష్ణు, రామకృష్ణ, మొహమ్మద్ హుస్సేన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నత్తనడకన లిఫ్ట్ నిర్మాణం



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : మిర్యాలగూడ మునిసిపల్ కార్యాలయంలో లిఫ్ట్ నిర్మాణం పనులు నత్త నడకన సాగుతున్నాయి. మునిసిపల్ కార్యాలయ భవనం రెండంతస్థులు కాగా మొదటి అంతస్తులో చైర్మన్, వైస్ చైర్మన్ ఛాంబర్లు, పట్టణ దారిద్ర్య నిర్మూలన విభాగాలు, రెండో అంతస్తులో మీటింగ్ హాలు ఉంది. కౌన్సిలర్లు కొంతమంది వయో వృద్ధులు, మహిళలు 50 శాతం ఉండటంతో ఎక్కలేక పోతున్నారని గమనించి సుమారు 16 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మాణం పనులు 2 నెలల క్రితం చేపట్టారు. లిఫ్టు పనులు ఇంకా కొనసాగుతునే ఉన్నాయి.

# వయోవృద్ధులు సమాజానికి మార్గదర్శకులు

## అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** వయోవృద్ధులు తమ జీవిత అనుభవాలతో నవ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే మార్గదర్శకులని, వారిని గౌరవించడం మన బాధ్యత అని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో వృద్ధాప్యం అనేది ఒక సహజమైన దశ అని, సమాజం దానిని బలహీనతగా చూడకుండా గౌరవించాలని పిలుపునిచ్చారు. మన సంస్కృతిలో పెద్దల సలహాలు, దీవెనలు ఎంతో అమూల్యమైనవని తెలిపారు. జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూసి, ఎన్నో త్యాగాలు చేసిన వృద్ధులకు వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవనం, సరైన సంరక్షణ అందించడం కుటుంబంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వయోవృద్ధుల భద్రత, రక్షణ, సంక్షేమం కోసం అనేక చట్టాలు, పథకాలను అమలు చేస్తున్నాయని, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ వీటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు పని చేస్తోందని తెలిపారు. వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం జిల్లాలో ప్రత్యేక వైద్య శిబిరాలను, సేవలను నిరంతరం అందుబాటులో ఉంచుతామని అన్నారు. వృద్ధులు తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని, యోగ, వ్యాయామం వంటివి అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలు అందిస్తున్న పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, సీనియర్ సిటిజన్లను శాలువాతో ఘనంగా సత్కరించి, పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రాజగోపాల్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గీత, సైబర్ క్రైమ్ ఎస్.ఐ జ్యోత్స్న, న్యాయవాది రాజారెడ్డి, రిటైర్డ్ ఆర్.డి.ఓ మహేశ్వర్, బ్రహ్మకుమారి మనీష, కేశవరెడ్డి, బండ సత్తయ్య, మోసం అంజయ్య, ఆనందం, సుధాకర్, బాలకిషన్, రామస్వామి, లక్ష్మీపతి, మొహమ్మద్ ఉస్మాన్ పాషా, శంకరయ్య, నారాయణ రెడ్డి, రామేశం, వివిధ వృద్ధాశ్రమాల నిర్వాహకులు, సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో వయోవృద్ధులు పాల్గొన్నారు.

## సురాపూర్, కోమటికుంట పాఠశాలలను సందర్శన

### మండల విద్యాధికారి శ్రీ బషీర్ అహ్మద్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** మండలంలోని ప్రాథమిక పాఠశాల, సురాపూర్ , కోమటికుంట పాఠశాలలను మండల విద్యాధికారి శ్రీ బషీర్ అహ్మద్ సందర్శించనైనది. అనంతరం పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించడం జరిగింది. ప్రతి విద్యార్థికి చతుర్విధ ప్రక్రియలు, చదవడం రాయడం రావాలని సూచించడం జరిగింది. ప్రతి తరగతి లో ప్రతి సబ్జెక్ట్ లో విద్యార్థుల అభ్యసన స్థాయి ఆధారంగా రికార్డ్ మెయింటైన్ చేయాలి వెనకబడిన విద్యార్థుల ప్రగతి చేయాల్సిన కార్యక్రమాలు అన్ని నమోదు చేయాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని సూచించారు మరియు మధ్యాహ్న భోజనం పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు కార్తీక్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామ అభివృద్ధికీ నిదులు కేటాయించాలని ఎమ్మెల్యేని కోరిన వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని హైదరాబాదులో వారి నివాసంలో కలిసి వెల్జాల్ గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్, ఐమాక్స్ లైట్ల కొరకు నిధులు మంజూరు చేయలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాసమూర్తి, ఎం అంబాజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్లు బి నరసింహులు, అజీజ్, నాయకులు పి అశోక్ బాబు, ఏ. వెంకట్ రెడ్డి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి కృష్ణయ్య గౌడ్, వద్దే రాజు, పులిజాల విష్ణు, ఈ రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## నిజాయితీని చాటుకున్న సీపీఐ జిల్లా నాయకుడు అశోక్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎవరిదో మొబైల్ ఫోన్ పోయినందున, అట్టి మొబైల్ ఫోన్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కు బుధవారం దొరికింది. ఆ మొబైల్ ఫోన్ ను వెంటనే చేర్యాల పోలీసు స్టేషన్లలో ఏఎస్ఐ సదాశివ రావు కు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. మానవత్వంతో నిజాయితీ చాటుకున్న అశోక్ ను పోలీసులు అభినందించారు. అనంతరం ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి వివరాలను ఆరా తీయగా వేచరేణి గ్రామానికి చెందిన చామంతుల సుధాకర్ గా గుర్తించారు. యజమానిని స్టేషన్ కు పిలిపించి ఫోన్ అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## సిరిసిల్ల మగ్గంపై దుబాయ్ రాజకుటుంబ చిత్రాలు

### అంతర్జాతీయ ఖ్యాతి పొందుతున్న నేత కళాఖండం..

### రాజకుటుంబానికి కానుకగా ప్రత్యేక శాలువా




**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** తెలంగాణ చేనేత కళకు అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపు లభించనుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ నేత కార్మికుడు వెల్ది హరి ప్రసాద్ తన అద్భుతమైన నైపుణ్యంతో దుబాయ్ రాజకుటుంబ సభ్యుల ముఖచిత్రాలను సంప్రదాయ మగ్గంపై నేస్తూ రూపొందించిన ప్రత్యేక శాలువా ఇప్పుడు దుబాయ్‌లో జరగనున్న బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

దుబాయ్ రాజకుటుంబంపై ఉన్న అభిమానంతో హరి ప్రసాద్ సుమారు 15 రోజులపాటు శ్రమించి ఈ అపూర్వ కళాఖండాన్ని రూపొందించారు. సాధారణంగా చీరలు, శాలువాలు, వివిధ రకాల డిజైన్లను రూపొందించే సిరిసిల్ల మగ్గంపై దుబాయ్ రాజకుటుంబ సభ్యుల ముఖచిత్రాలను నేయడం ఒక వినూత్న ప్రయోగంగా నిలిచింది. సంప్రదాయ చేనేత నైపుణ్యానికి ఆధునిక సృజనాత్మకతను జోడించి రూపొందించిన ఈ శాలువా సిరిసిల్ల నేత కళా వైభవాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పనుంది.

**దుబాయ్ బతుకమ్మ వేడుకల్లో ప్రదర్శన**

దుబాయ్‌లో ఈ నెల 11న నిర్వహించనున్న ఈ టి సి ఏ బతుకమ్మ వేడుకల్లో ఈ ప్రత్యేక కళాఖండాన్ని ప్రదర్శించనున్నారు. బతుకమ్మ వేడుకలకు వచ్చే అతిథులు, ప్రవాస తెలంగాణ ప్రజల దృష్టిని ఈ శాలువా ఆకర్షించనుంది. అనంతరం ఈ ప్రత్యేక శాలువాను దుబాయ్ రాజకుటుంబానికి కానుకగా అందించేందుకు ఈ టి సి ఏ ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సిరిసిల్ల మగ్గంపై రూపొందిన ఈ అరుదైన కళాఖండం దుబాయ్ రాజకుటుంబానికి చేరడం ద్వారా సిరిసిల్ల చేనేతకు మరింత అంతర్జాతీయ గుర్తింపు లభించే అవకాశం ఉంది. ఇప్పటికే విభిన్న కళాఖండాలతో తన ప్రతిభను చాటుతున్న హరి ప్రసాద్, తాజాగా దుబాయ్ రాజకుటుంబ సభ్యుల చిత్రాలను మగ్గంపై ఆవిష్కరించడం ద్వారా సిరిసిల్ల నేత కళా నైపుణ్యాన్ని మరోసారి ప్రపంచ వేదికపై నిలిపారు. సిరిసిల్ల మగ్గం నుంచి దుబాయ్ రాజకుటుంబం వరకు చేరుతున్న ఈ కళాఖండం తెలంగాణ చేనేత కళాకారుల ప్రతిభకు ప్రతీకగా నిలుస్తోంది

## జ్ఞానేష్ కుమార్ వైఖరిని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆందోళన

### దిష్టిబొమ్మ దహనం..

### రాజీనామా చేయాలని డిమాండ్



**రామన్నపేట, అక్షిత ప్రతినిధి :** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టె సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, ఆయనను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లను ఎలాంటి అభ్యంతరాలు లేకుండా తొలగించారని విమర్శించారు.

**పోరాటాలను ఉధృతం చేస్తాం**

ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పలు ఆందోళనలు చేపడుతోందన్నారు. జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ఆదేశాల మేరకు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రామన్నపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని బట్టె సంతోష్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పున్న అమరేందర్, మండల ఉపాధ్యక్షుడు కేస సాయి, పట్టణ అధ్యక్షుడు జవ్వాజి శ్రీకాంత్, కొమ్మగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల పరుశురాం, ఇస్కిల్లా గ్రామ శాఖ అధ్యక్షుడు బందెల వినయ్, పట్టణ కార్యదర్శి కామిటికారి సాయి వెంకట్, సుర్వి మచ్చ గిరి, సుర్వి రాకేష్, పాషా, సింగరాయబోయిన అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకం యూనిట్ను, పెట్రోల్ బంక్‌ను, వేరు సెనగా గానుగ నూనె ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలన

## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి సమీపంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం--నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, పెట్రోల్ బంక్, గొర్రెల పెంపకం యూనిట్, పెట్రోల్ బంక్‌ను, వేరు సెనుగా గానుగ నూనె ఉత్పత్తి కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా గొర్రెల పెంపకం యూనిట్,లోని గొర్రెల ఆరోగ్య పరిస్థితి, వయస్సు, పెంపక విధానం, దాణా, సంరక్షణ చర్యలపై అధికారులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గొర్రెల సంఖ్య, కొనుగోలు చేసిన ప్రదేశం, గొర్రె పిల్లలను చిన్న వయస్సు నుంచే పెంపకం కేంద్రానికి తీసుకువచ్చి, వాటి పెరుగుదల కోసం చేపడుతున్న విధానంపై కలెక్టర్ ఆరా తీశారు. గొర్రె పిల్లల సంరక్షణ, మేత, దాణా, ఆరోగ్య పరిరక్షణ, బరువు పెరుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధానంపై, పూర్తి ఎదుగుదలకు పట్టే కాలం, వ్యాధుల నివారణ చర్యలు, మార్కెట్ లాభాలు, నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం షెడ్డులో సుమారు 5--6 నెలల వయస్సు గల గొర్రె పిల్లలు ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మరో 1--2 నెలల్లో అవి 28--30 కిలోల బరువుకు చేరుకునే అవకాశం ఉందని, అనంతరం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విక్రయానికి సిద్ధం చేస్తామని, గొర్రెలకు అవసరమైన దాణాను తయారు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. దాణా నాణ్యత, పరిమాణంతో పాటు గొర్రెల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పశువైద్య అధికారుల సమన్వయంతో అవసరమైన టీకాలను నిర్ణీత సమయంలో అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో గొర్రెల పెంపకానికి మంచి అవకాశాలు ఉన్నందున సహకార సంఘాల కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమర్థవంతమైన విధానాలను అమలు చేసి, గొర్రెల పెంపకందారులకు మెరుగైన ప్రయోజనాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.



అనంతరం వనపట్ల శివారులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రాజూ) ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, ఇంకా చేపట్టాల్సిన పనులు, వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం తెలకపల్లి మండలం చిన్నముద్దునూరు గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గానుగ నూనె ఉత్పత్తి, అమ్మకం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గానుగ నూనె తయారీ ప్రక్రియ, ఉత్పత్తి పరిమాణం, నాణ్యత, మార్కెటింగ్ విధానం, విక్రయాలు తదితర అంశాలపై నిర్వాహకులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గానుగ నూనె ఉత్పత్తి, మార్కెటింగ్ ద్వారా సహకార సంఘానికి, రైతులకు కలుగుతున్న ప్రయోజనాలపై కూడా వివరాలు సేకరించారు. ఉత్పత్తి నాణ్యతను కొనసాగిస్తూ మార్కెటింగ్‌ను మరింత విస్తరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగట్టు వద్ద ర్యాంపు నిర్మాణం చేపట్టాలి

## గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

## అధికారులకు కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదేశం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కొత్తగట్టు స్టేజి వద్ద జాతీయ రహదారి నిర్మాణంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు రహదారిని సుర క్షితంగా దాటేందుకు వీలుగా క్రాసింగ్ వద్ద ర్యాంపు నిర్మాణం చేపట్టాలని సూచించారు. కొత్తగట్టు వద్ద జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తమ గ్రామానికి వెళ్లేందుకు సరైన ర్యాంపు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. అండర్‌పాస్‌ల నుంచి గ్రామస్తులు సాఫీగా రాకపోకలు సాగించేలా ఒక వైపు ఇప్పటికే నిర్మించిన ర్యాంపుతో పాటు మరో వైపు కూడా ర్యాంపు నిర్మించాలని కోరారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన కలెక్టర్ చిత్రా మిశ్రా తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, జాతీయ రహదారి-563 ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్ తదితర అధికారులతో కొత్తగట్టు వద్ద నెలకొన్న పరిస్థితిపై చర్చించారు. కొత్తగట్టు వద్ద ర్యాంపు లేకపోవడంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారు చేసిన విజ్ఞప్తి, సమస్యకు పరిష్కార మార్గాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రాసింగ్ వద్ద ర్యాంపు నిర్మాణానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు.

# జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలకు ఎంపికైన నివేదిత పాఠశాల విద్యార్థి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ నివేదిత పాఠశాలలో చదివిన జి మణికంఠ గతంలో జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఈనెల 12వ తేదీ నుండి జాతీయ స్థాయిలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి ఎగ్జిబిషన్ ప్రాజెక్టు కాంపిటీషన్ కి( ఇన్స్పైర్ అవార్డ్ 12 ) ఎంపికయ్యాడు. మణికంఠ ప్రదర్శించిన కంట్రోలింగ్ మొబైల్ చార్జర్ బై యూజింగ్ టైమర్ అనే ప్రదర్శన జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. దీని ద్వారా ఎలక్ట్రిసిటీని ఆదా చేసుకోవడంతోపాటు, పర్యావరణ పరిరక్షణ కొరకు ఎంతో గాను ఉపయోగపడుతుందని తెలియజేశాడు. మణికంఠ జాతీయస్థాయి ఇన్స్పైర్ అవార్డ్ 12 కు ఎంపీకవ్వడం ఎంతో సంతోషదాయకంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ ఆకుల లక్ష్మి, ప్రిన్సిపల్ రామకృష్ణ, ఏవో బాలకృష్ణ, ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు

## తంగళ్లపల్లి మండలం నుంచి 40 మంది మహిళలు, యువకులు పార్టీలో చేరిక

**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** తెలంగాణ రాజ్యాధికార పార్టీలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీగా చేరికలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్టేట్ మీడియా కోఆర్డినేటర్ గీస మధు యాదవ్ సమక్షంలో, జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన లక్కపాక రాకేష్‌తో పాటు మండలానికి చెందిన దాదాపు 40 మంది మహిళలు, యువకులు పార్టీలో చేరారు. వారికి పార్టీ నాయకులు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా 'బీసీ రాజ్యాధికార యాత్ర' పేరుతో చేపట్టిన మహా పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన




లభిస్తోందన్నారు. 14, వేల కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా బీసీల హక్కులు, రాజ్యాధికారంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

తీన్మార్ మల్లన్న ఆలోచనలు, బీసీ రాజ్యాధికార నినాదానికి ఆకర్షితులై జిల్లాలో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**బీసీలంతా పార్టీలో చేరాలి: దండు వినోద్**

జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బీసీ కులాలకు చెందిన యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు కూడా బీసీల కోసం ఏర్పడిన తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి బీసీ రాజ్యాధికార సాధనలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.

**బీసీ రాజ్యాధికారమే లక్ష్యం:**

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కలికోట రేణుక, పట్టణ అధ్యక్షుడు అరకాల రమేష్, ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి నరేందర్, మహిళా అధ్యక్షురాలు బిట్ల జోష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు గుండేటి చంద్రశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ అవధూత వెంకటేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాశీ ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** జిల్లా కేంద్రశీ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాశీను బుధవారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ )డి.శ్రీనివాస్ రెడ్డి రాజ కీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ )డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం, వి వి ప్యాట్ గదులలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బి.ఆర్.ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాశీపల్లి శ్రీనివాస్, సి.పి.యం పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవారెడ్డి, టి.డి.పి పార్టీ ప్రతినిధి ఎరబెల్లి రవీందర్, ఎంఐఎం పార్టీ ప్రతినిది మజీత్ హుస్సేన్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సభలో పాల్గొన జిడబ్ల్యూఎంసి 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్





**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా జ్యోతి యాత్ర -- బైక్ ర్యాలీ, వికసిత్ భారత్ సభలో 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు , మాజీ పార్లమెంట్ సభ్యులు, హన్మకొండ జిల్లా ఇంచార్జి బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వికసిత్ భారత్ సభలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉపన్యాసాన్ని ఎల్ ఈ డి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగింది.

అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి అదాలత్ వరకు నిర్వహించిన సేవా జ్యోతి యాత్రలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ మండల, డివిజన్ల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జెవివి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**జిల్లా కన్వీనర్ వైవి**



**నడిగూడెం,అక్షిత న్యూస్:** అక్టోబర్ 10 ,11 తేదీలలో హైదరాబాద్ లో జరుగు ఆరవ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఏనుగుల వీరాంజనేయులు కోరారు ఈ మహాసభలకు జనవిజ్ఞాన వేదిక ఆల్ ఇండియా రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకోనున్నట్లు వీరాంజనేయులు తెలిపారు ఎంపిక చేసిన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ( జె వి వి ) అనేది ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు మూఢనమ్మకాలను అరికట్టడానికి కృషి చేస్తున్న ఒక ప్రముఖ సైన్స్ ప్రచార సంస్థ.

**ఈ సంస్థ నిర్వహించే ముఖ్యమైన కార్యక్రమాలు మరియు కార్యకలాపాలు:**

విద్యా మరియు విద్యార్థుల కార్యక్రమాలు

చెకుముకి సైన్స్ సంబరాలు: పాఠశాల విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్స్ క్విజ్ పోటీలు మరియు ప్రదర్శనలు నిర్వహిస్తారు.

చెకుముకి సైన్స్ మాసపత్రిక: పిల్లలలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ప్రముఖ సైన్స్ పత్రికను ప్రచురిస్తుంది.

సైన్స్ ప్రయోగాల పోటీలు: ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ మార్గాల్లో విద్యార్థులకు సైన్స్ మోడల్స్ , ప్రయోగాల వీడియో పోటీలు నిర్వహిస్తుంది.

మూఢనమ్మకాల నిర్మూలన , అవగాహన

చేతబడులు, బాబాల మోసాల బట్టబయలు: మంత్రాలు, తంత్రాలు, బాబాల పాచికలు , అద్భుతాల వెనుక ఉన్న విజ్ఞానాన్ని (మేజిక్ వెనుక సైన్స్) ప్రజలకు ప్రదర్శించి మూఢనమ్మకాలను అరికడుతుంది.

ఖగోళ విజ్ఞాన ప్రచారం: గ్రహణాలు, తోకచుక్కలు వంటి ఖగోళ వింతలపై ఉన్న అపోహలను తొలగించి, టెలిస్కోప్ల ద్వారా ప్రజలకు వాటిని వీక్షించే అవకాశం కల్పిస్తుందని.

సామాజిక , ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు

సాంస్కృతిక కళాయాత్రలు: నాటకాలు, వీధి నాటకాలు, పాటలు మరియు కళారూపాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, అక్షరాస్యత మరియు సామాజిక అంశాలపై ప్రచారం చేస్తుందని.

ప్రజా ఆరోగ్యం ఛ పర్యావరణం: ఉచిత వైద్య శిబిరాలు, మూలికా వైద్యంపై అవగాహన, మరియు ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణపై సదస్సులు నిర్వహిస్తుంది.

అక్షరాస్యత , సారా వ్యతిరేక ఉద్యమాలు: గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అక్షరాస్యత పెంపు మరియు సారా వ్యతిరేక పోరాటాల్లో కీలక పాత్ర పోషించింది.

. సెమినార్లు , ప్రచురణలు

వర్తమాన సామాజిక, సైన్స్, వ్యవసాయ మరియు ఆర్థిక అంశాలపై నిపుణులతో సెమినార్లు, వెబ్నార్లు నిర్వహిస్తుందని.

సామాన్యులకు సైన్స్ సులభంగా అర్థమయ్యేలా పుస్తకాలు మరియు కరపత్రాలను ప్రచురిస్తుందని వీరాంజనేయులు తెలిపారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి వివరాలు

# వెల్లడించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు, విచారణలు, డీఈఓ స్థాయి పరిశీలన, పరిష్కార ప్రక్రియకు సంబంధించిన నేటి వరకు నమోదైన వివరాలను కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వెల్లడించారు.

బుధవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ.. నాగర్కర్నూల్ జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1,15,824 నోటీసులు రూపొందించి, అదే సంఖ్యలో నోటీసులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 1,15,494 విచారణలు నిర్వహించగా, 323 కేసుల్లో విచారణ గడువు ముగిసిందని, 7 కేసులకు రీషెడ్యూల్ గడువు ముగిసిందని జిల్లా కలెక్టర్ వివరించారు.

డీఈఓ స్థాయిలో మొత్తం 1,036 కేసులు పెండింగ్లో ఉండగా, 123 కేసులు 5 రోజులకు పైగా పెండింగ్లో ఉన్నాయని, 6,904 కేసులు వెరిఫై చేయబడి, 5 కేసులు ఇంకా వెరిఫై చేయాల్సి ఉన్నాయని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.





అలాగే, కేటగిరీ వారీగా డిస్పోజల్ స్థితిని కూడా కలెక్టర్ వివరించారు. మొత్తం 509 కేసులు ఫైనల్కు అనర్హమైనవిగా గుర్తించగా, 1,06,793 కేసులు విచారణ అనంతరం ఫైనల్కు పార్క్ చేయబడ్డాయి, 3,862 కేసులు విచారణ లేకుండానే ఫైనల్కు పార్క్ చేయబడ్డాయి. ఇతర అంశాలకు సంబంధించి ఫైనల్ కోసం పార్క్ చేసిన ఓట్లు మొత్తం 5,02,767గా ఉన్నాయని తెలిపారు.

అలాగే లాజికల్ డిస్క్రెపెన్సీ 1,00,965, నో మ్యాపింగ్ 9,716, లాజికల్ డిస్క్రెపెన్సీ 154, నో మ్యాపింగ్ 355గా ఉన్నాయని, వివరించారు.

నియోజకవర్గాల వారీగా వివరాలను కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. నాగర్కర్నూల్ నియోజకవర్గంలో 43,569, ,అచ్చంపేటలో 39,594, కొల్లాపూర్లో 32,687 నోటీసులు జారీ చేయాల్సినవిగా నమోదయ్యాయని, ఆయా నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించినట్లు కలెక్టర్ తెలిపారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, యస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా నేటి సాయంత్రం నాలుగు గంటల వరకు నమోదు ప్రక్రియ ముగిస్తుందని, కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవి కుమార్, ఎన్నికల డీటీ కల్పన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి హబీబ్, ఎండి హుస్సేన్, బాలకృష్ణ, హరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జ్ఞానేశ్వర్ కాదు.. అజ్ఞానేశ్వర్...!!

**ఓట్ల తొలగింపుపై డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి ధ్వజం**

**కదం తొక్కిన ఇండియా కూటమి అఖిలపక్ష పార్టీలు**

**బీజేపీకి ఓట్లు వేయని వారి ఓట్లను ఫామ్--6 పేరుతో తొలగించే హక్కు ఎవరిచ్చారు?**

**ప్రజాస్వామ్యానికి పునాది అయిన వయోజన ఓటు హక్కును కాలరాస్తారా?**

**నియోజకవర్గంలో 45 వేల ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోంది**

**సీఈసీ జ్ఞానేశ్వర్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించి.. తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్..**




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** బీజేపీ పార్టీకి ఓట్ల కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నది జ్ఞానేశ్వర్ కుమార్ అనే అజ్ఞానేశ్వరుడని డీసీసీ అధ్యక్షుడు శివసేన రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జ్ఞానేశ్వర్‌కుమార్‌ను అడ్డం పెట్టుకుని బీజేపీకి ఓట్లు వేయని వారి ఓట్లను ఫామ్--6 పేరుతో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అసలు ప్రజల ఓట్లను తొలగించే అధికారం ఎవరిచ్చారని సీఈసీని నిలదీశారు. దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన అత్యంత కీలకమైన వయోజన ఓటు హక్కును తొలగించడం అంటే ప్రజాస్వామ్యాన్నే తగలబెట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి, అఖిలపక్ష పార్టీల మద్దతుతో అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన, ధర్నా నిర్వహించారు. అనంతరం సీఈసీ జ్ఞానేశ్వర్‌కుమార్, బీజేపీ నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా చీఫ్ శివసేనరెడ్డి మాట్లాడుతూ...ప్రజల ఓటు హక్కును కాపాడే వరకు ఉద్యమం ఆగదని నాయకులతో కలిసి ఆయన స్పష్టం చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను దేశ ప్రజలంతా గమనిస్తున్నారని శివసేన రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు విలువ తెలియని వారు ఎన్నికల వ్యవస్థకు ఎలా నాయకత్వం వహిస్తారని ప్రశ్నించారు. దేశద్రోహులు, దేశానికి హాని కలిగించే తీవ్రవాద భావజాలంతో ఉన్నవారి పౌర హక్కులపై చట్టపరమైన చర్యలు ఉండొచ్చని, కానీ బీజేపీని ప్రశ్నించే సాధారణ పౌరుల ఓట్లను తొలగించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్- 326 వయోజన ఓటు హక్కుకు హామీ ఇస్తోందని, తొలగించిన ఓట్లను తిరిగి పునరుద్ధరించే వరకు కాంగ్రెస్, ఇండియా కూటమి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్ల తొలగింపు అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే వారి ఓట్లనే లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారన్న ఆరోపణలను ఆయన చేశారు. ఇటీవల ఢిల్లీలో ఇండియా కూటమి పార్టీలతో కలిసి ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేశారని, అక్రమ అరెస్టులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నడు భయపడదని ప్రజల కోసం పోరాడే నైతికత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. అలాగే బీజేపీకి ప్రజాస్వామ్యం అంటే ఏమిటో తెలియదని విమర్శించారు. బీజేపీని గద్దె దించే రోజులు దగ్గరపడ్డాయని, 'బీజేపీ హటావో.. దేశ్ బచావో' నినాదంతో ఇండియా కూటమి అఖిలపక్షాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 2.75 లక్షల ఓట్లు ఉండగా.. అందులో 45 వేల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని అఖిలపక్ష పార్టీ నాయకులు , శివసేన రెడ్డి ఆరోపించారు. బతికున్న ప్రజల ఓట్లను తొలగించడం, అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఎన్నికల వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులను అడ్డం పెట్టుకుని బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, లౌకిక విలువల కాపాడటానికి ఇండియా కూటమిలోని పార్టీలు ఏకతాటిపైకి వచ్చి పోరాడుతున్నాయని తెలిపారు. యువత, ముఖ్యంగా జెన్--జీ తరానికి ప్రజాస్వామ్య హక్కుల విలువ తెలుసని, వారిని మభ్యపెట్టి రాజకీయ ప్రయోజనాలు పొందడం ఇక సాధ్యం కాదన్నారు. తదంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి సమీకృత కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేస్తూ... బిజెపి హటావో దేశ్ బచావో నినాదాలు చేస్తూ పలువురు నాయకులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి అఖిలపక్ష పార్టీల నాయకులతో కలిసి పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జబ్బర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జయరాములు, సిపిఐ కార్యవర్గ సభ్యులు రమేష్, తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా, సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, గణేష్, ఎంఐఎం పార్టీ నాయకులు, సమాజ్ వాది పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, కౌన్సిలర్లు ధనలక్ష్మి, విజయలక్ష్మి, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు వాల్యానాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు అయుబ్ ఖాన్, ఎండి బాబా, యూత్ కాంగ్రెస్ నాయకుల శివకుమార్ నాయుడు, పాండు సాగర్, అరవింద నాయక్, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌లో సత్తా చాటిన కరీంనగర్ పోలీసులు



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** తెలంగాణ 5వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 16 పతకాలు సాధించారు. ఇందులో 9 బంగారు, 4 వెండి, 3 కాంస్య పతకాలు సాధించినట్లు క్రీడా ఫలితాల వివరాల్లో పేర్కొన్నారు. మహిళల విభాగంలో ఏసీపీ మాధవి టేబుల్ టెన్నిస్‌లో ఓపెన్ సింగిల్స్, 40 పైన సింగిల్స్, ఓపెన్ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్‌లో 50 కి పైగా సింగిల్స్‌లో బంగారు, మిక్స్‌డ్ డబుల్స్ 40 కి పైగా విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ స్వప్న టేబుల్ టెన్నిస్‌లో 40 ప్లస్ డబుల్స్, ఓపెన్ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు, ఓపెన్ సింగిల్స్‌లో వెండి పతకం సాధించారు. బ్యాడ్మింటన్ 40ప్లస్ డబుల్స్‌లోనూ బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఏఎస్ఐ పి.ఉమారాణి టేబుల్ టెన్నిస్‌లో 40 కి పైగా డబుల్స్‌లో బంగారు, 40 ప్లస్ సింగిల్స్, 50 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో వెండి, 50ప్లస్ సింగిల్స్‌లో కాంస్య పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్‌లో 50ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్, 40 పీక్స్ డబుల్స్, 50 ప్లస్ సింగిల్స్ విభాగాల్లో బంగారు పతకాలు గెలుచుకున్నారు. హెచ్‌సీ సంజయ్ టేబుల్ టెన్నిస్ 50ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో వెండి, బ్యాడ్మింటన్ 40ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం సాధించగా, ఏఎస్ఐ సత్తయ్య బ్యాడ్మింటన్ 50 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో బంగారు పతకం సాధించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు గుర్తింపు తీసుకువచ్చిన అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటడం అభినందనీయమని పేర్కొన్నారు.

## పట్టణ అభివృద్ధికే పెద్దపీట

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**



**సూర్యాపేట , అక్షిత బ్యూరో :** పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తెలిపారు.బుధవారం పట్టణంలోని 18వ వార్డులో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడంతో పాటు రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.సీసీ డ్రైన్ నిర్మాణంతో వర్షాకాలంలో మురుగునీరు నిలిచిపోకుండా ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్,వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు మాలోత్ చంద్రు నాయక్,నిమ్మల వెంకన్న మున్సిపల్ డిఈ.ప్రణయ్ రెడ్డి, ఏఈ తిరుమలయ్య వార్డు అధికారి నాగార్జున వార్డు ప్రజలు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జీతం లేని అధికారి..?

**నెలల తరబడి వేతనం అందలేదన్న ప్రచారం**

**గతంలో పనిచేసిన చోట అవినీతి ఆరోపణలంటూ చర్చ**

**ప్రతి పనిలో కమిషన్ ఆరోపణలపై విమర్శలు**

**భూపాలపల్లిలో ఓ అధికారిపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లాలో ఓ ప్రభుత్వ అధికారి వ్యవహారశైలిపై ప్రస్తుతం విస్తృతంగా చర్చ జరుగుతోంది. సదరు అధికారి కొంతకాలంగా వేతనం తీసుకోలేదన్న ప్రచారం అధికార వర్గాల్లో వినిపిస్తోంది. నిజంగానే నెలల తరబడి వేతనం అందలేదా..? అందకపోతే అందుకు కారణమేంటి..? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

ఇక గతంలో సదరు అధికారి పనిచేసిన ప్రాంతంలోనూ అవినీతికి సంబంధించిన ఆరోపణలు ఎదుర్కొన్నారంటూ ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం భూపాలపల్లి జిల్లాలోనూ వివిధ పనులు, వ్యవహారాల్లో కమిషన్ లేకుండా పనులు జరగవంటూ కొందరు ఆరోపిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ఎలాంటి విచారణ జరిగింది..? ఫిర్యాదులు ఏమైనా అందాయా..? అన్నది స్పష్టత రావాల్సి ఉంది..

**తెరవెనుక ఏం జరుగుతుంది..??**

సదరు అధికారి జీతం లేకుండా పని చేస్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది..జీతం రాకపోవడంతో అవినీతి వైపు సదరు అధికారి ఆధారపడ్డాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి..ఏ పని లోనైన డబ్బులు సాధించడమే లక్ష్యంగా ఆ అధికారి పని చేస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

**అధికారుల దృష్టికి వెళ్లినా స్పందన లేదా?**

ఓ ప్రభుత్వ అధికారిపై ఇలాంటి ఆరోపణలు, విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించారా..? సదరు అధికారిపై గతంలో ఏమైనా శాఖాపరమైన విచారణ జరిగిందా..? ప్రస్తుతం వస్తున్న ఆరోపణలపై ఏమైనా ఫిర్యాదులు అందాయా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి..ఇప్పటికైనా సదరు అధికారి పై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు...

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## రామన్నపేటలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించిన న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకులు**



**రామన్నపేట, అక్షిత ప్రతినిధి :** రామన్నపేటలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు. నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆధ్వర్యంలో రామన్నపేట కోర్టు పరిధిలోని న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిప్యూటీ సీఎంను కలిసి తమ వినతిని అందజేశారు. రామన్నపేట ప్రాంతంలో న్యాయపరమైన కేసులు, ప్రజల అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ అవుతాయని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం న్యాయపరమైన వ్యవహారాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ప్రజలు సమయం, ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు.రామన్నపేటలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టి, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందేలా ప్రభుత్వం సహకరించాలని డిప్యూటీ సీఎంను కోరారు. కోర్టు ఏర్పాటు కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నందాల బిక్షం, సీనియర్ నాయకులు పూన బాలకృష్ణ, గుత్త నర్సింహారెడ్డి, పిట్ట వెంకట్‌రెడ్డి, రామిని రమేష్, శంబాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి అండర్-14 బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని మరియు క్రీడల్లోని విషయాలను విశ్లేషించి పట్టు సాధించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్కు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని అదే విధంగా ఈ క్రీడను రాయల్ గేమ్గా పరిగణించడం జరుగుతుందని వారు చెప్పారు ఈ క్రీడను ఆడడం ద్వారా శారీరకంగా ధృడపడుతారని ప్రత్యేకంగా ఆలోచన విధానం సైతం మారుతుందని వారు అభిప్రాయపడ్డారు.

పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ ఇప్పిస్తూ వివిధ టోర్నమెంట్లకు ఎంపిక చేస్తున్నామని వారు చెప్పారు ఈ క్రమంలో ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్లోని ఒక ప్రైవేట్ అకాడమీలో నిర్వహించినటువంటి ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14 బాలబాలికల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్లో పాఠశాలకు చెందినటువంటి కళ్యాణం సహర్ష్ సాయి, 8వ తరగతి హమ్సికామణి, 8వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో నిర్వహించబోయే ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-14 బాల బాలికల టేబుల్ టెన్నిస్ పోటీలకు సైతం అర్హత సాధించారని హర్షం వ్యక్తం చేశారు మరియు పుష్పగుచ్ఛాలను అందజేసి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, న్యాయమ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ కవచం

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, వీటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పిలుపునిచ్చారు.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సౌజన్యంతో రూపొందించిన 'ఆగండి. ఆలోచించండి. సరిచూసుకోండి' అనే అంశానికి సంబంధించిన అవగాహన పోస్టర్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఆస్ట్రా కన్వెన్షన్ నందు ముఖ్య అతిథిగా హాజరైన సీపీ గౌష్ ఆలం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధానంగా జరుగుతున్న సైబర్ మోసాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బిజినెస్ ఫ్రాడ్ : నకిలీ ఇన్‌వాయిస్‌లు, నకిలీ పర్చేజ్ ఆర్డర్లతో వ్యాపారులను మోసం చేసే ముఠాలు ఉన్నాయి. చెల్లింపులు చేసేముందు వెండర్ వివరాలు, బ్యాంక్ ఖాతాలను క్షుణ్ణంగా సరిచూసుకోవాలన్నారు. పార్ట్ టైమ్ జాబ్ ఫ్రాడ్ : వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో తక్కువ శ్రమకు ఎక్కువ డబ్బులు వస్తాయంటూ వచ్చే ఆఫర్లను నమ్మవద్దు. అసలైన సంస్థలు ముందస్తుగా ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేయవని తెలిపారు. ఫేక్ లోన్ యాప్స్ : తక్షణమే రుణాలు ఇస్తామంటూ మోసపూరిత యాప్స్ ద్వారా కాంటాక్ట్స్, ఫోటోలు సేకరించి వేధింపులకు గురిచేసే ప్రమాదం ఉంది. గుర్తుతెలియని లోన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేయావద్దని సూచించారు. ఇంపర్సనేషన్ ఫ్రాడ్ : బ్యాంక్ అధికారులు, పోలీసులమని బెదిరిస్తూ వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత వివరాలు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని వివరించారు.ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు : భారీ డిస్కౌంట్ల పేరుతో సోషల్ మీడియాలో వచ్చే నకిలీ వెబ్‌సైట్ల లింకులను నమ్మి ముందుగానే నగదు చెల్లించి మోసపోవద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా గోల్డెన్ అవర్‌లో జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా అధికారిక పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని సీపీ సూచించారు.సైబర్ క్రైమ్ రహిత సమాజ స్థాపనకు ప్రతి పౌరుడూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద లింక్‌లు క్లిక్ చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టౌన్ ఇన్స్పెక్టర్లు, సైబర్ విభాగం ఎస్సైలు అనూష, సిబ్బంది ఎస్.ఆర్ జూనియర్ ప్రయివేట్ కళాశాల జోనల్ ఇంచార్జి తిరుపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును హరిస్తే ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది

**డీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి**



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును కూడా హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనపై ఢిల్లీలో పోలీసులు అరెస్ట్ చర్యలను నిరసిస్తూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి పాల్గొన్నారు.

హనుమకొండ డీసీసీ కార్యాలయం నుంచి అశోక్ జంక్షన్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును కూడా కాపాడుకోలేని పరిస్థితి రావడం దురదృష్టకరం. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై రాహుల్ గాంధీ మొదటి నుంచీ ప్రశ్నిస్తున్నారు అని అన్నారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని ప్రజా సంస్థలను బలోపేతం చేయడం కంటే వాటిని నిర్వీర్యం చేస్తోందని ఆయన విమర్శించారు. పేద విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలనుకుంటే పేపర్ లీకేజీలతో వారి భవిష్యత్తును దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్న సమయంలో ఎన్నికల్లో గెలవడానికి ఓటర్లనే తొలగించే పరిస్థితి వస్తే ప్రజాస్వామ్యం ఎక్కడ మిగులుతుంది అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,కాంగ్రెస్ జిల్లా కమిటీ సభ్యులు,డివిజన్ అధ్యక్షులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ కీలక సూత్రదారి జ్ఞానేష్ కుమార్ దిగిపోవాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్**

**రామన్నపేటలో డివైఎఫ్ఐ నిరసన కార్యక్రమం**

**డివైఎఫ్ఐ నాయకులతోపోలీస్ వాగ్వాదం**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** డివైఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని సంచలనంగా మారిన ఓట్ చోరీ అనే అంశం మీద దేశమే అట్టుడికి పోతున్న సందర్భంలో వివిధ రూపాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము ప్రధాన ఎన్నికల కమిషన్ సిఈసి జ్ఞానేష్ కుమార్ ఒంటెద్దు పోకడతోటి దేశంలోనే మూడున్నర కోట్ల ఓట్లను చోరీ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహేళన చేసే విధంగా చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జ్ఞానేష్ కుమార్ మాత్రమే దేశంలో గాని రాష్ట్రంలో గాని పొట్ట తిప్పల కోసం చిన్న చిన్న దొంగతనాలు చేసినటువంటి సామాన్య ప్రజలను తీవ్ర స్థాయిలో ఇబ్బందుల గురి చేసి జైలులో నిర్బంధిస్తున్న తరుణంలో మరి జ్ఞానేశ్వర్ బయట ఎందుకు ఉండాలో కేంద్ర ప్రభుత్వం కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది అని అన్నారు ఓట్ చోరీ చేసి ప్రశాంతంగా రూములలో సేధా తీరుతున్న జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే బర్తరఫ్ చేసి జైల్లో పెట్టాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ యొక్క అండదండలతోటి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు అదేవిధంగా బెంగాల్ రాష్ట్రంలో 90 లక్షల ఓట్లను తీసేసి నకిలి ప్రభుత్వం ఏర్పాటు అయింది అని కూడా అన్నారు నకిలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని విధాలుగా సహకరించిన జ్ఞానేష్ కుమార్ ని తక్షణమే భర్తరఫ్ చేసే వరకు మా పోరాటాలు ఉదృతంగా ఉంటాయని కేంద్ర ప్రభుత్వాన్ని జ్ఞానేశ్ కుమార్ ను హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రామన్నపేట మండల అధ్యక్ష కార్యదర్శులు మెట్టు శ్రవణ్ కుమార్ శానకొండ రామచంద్రం మండల కమిటీ సభ్యులు మునికుంట్ల లెనిన్, నాగటి రవి, జేల్లాల మల్లేశం, ఆవనగంటి మహేష్, గట్టు మహేష్,మచ్చ నరేష్, తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.